

# ఒక కుటుంబం..ఒక కార్డు

- **డిజిటల్ కార్డులపై పైలెట్ ప్రాజెక్ట్ సర్వే**
- **దేశాయిపేటలో ప్రారంభించిన మంత్రి సురేఖ**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధి 12 వ డివిజన్ దేశాయిపేటలో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్ గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుంచైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతోందన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం, ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొన్నట్లు తెలిపారు. మహిళలకు భరోసా అందించడానికి గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అనుసరించిన పంథాను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేయడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, పుర్ఖాన్, టీపీఆర్ఓ కోలా రాజేష్ కుమార్ తహసీల్దార్ ఇక్బాల్, టిఎంసీ రమేష్ పాల్గొన్నారు.

### చేపల పంపిణీ..

మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పట్టణంలోని ఉర్సు రంగ సముద్రంలో మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో




కలసి 100 శాతం రాయితీతో పంపిణీ చేసిన చేప పిల్లలను లాంఛనంగా చెరువులో వదిలారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మారుపల్ల రవి, చింతాకుల అనిల్, మత్స్య శాఖ అధికారులు, మత్స్య సొసైటీ సభ్యులు, మత్స్యకారులు తదితరులు

### నవరాత్రోత్సవాలు ప్రారంభం..

నర్సంపేట్ రోడ్ లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, మేయర్ గుండు సుధారాణి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, దేవాదయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత, స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు సింగిరి కొండ వెంకటేశ్వర్లు, సర్వర్య సురేష్ కుమార్, కొప్పుల సరోజన, పప్పు వేణు, కొంకా వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్, గూడ శారద పాల్గొన్నారు.





# షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి

- **తొర్రూరు పట్టణ కేంద్రంలో ఘటన**
- **ఒక్కసారిగా కుప్పకూలిన వేదిక**
- **సినీనటి ప్రియాంక మోహన్ కు తప్పిన ప్రమాదం**
- **పాలకుర్తి కాంగ్రెస్ నేత ఝాన్సీ రెడ్డికి తీవ్ర గాయం**

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణ కేంద్రంలో కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. గురువారం ప్రారంభోత్సవానికి సినీనటి ప్రియాంక మోహన్, పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన వేదికపై అంతా చేరి ప్రజలకు అభివాదం చేస్తుండగా ఒక్కసారిగా వేదిక కుప్పకూలి పోయింది. దీంతో వేదికపైనున్న వారంతా ఒకరిపై ఒకరు పడిపోయారు. అయితే ఈ ప్రమాదం నుంచి సినీనటి ప్రియాంక మోహన్ ఎలాంటి గాయాలకు గురికాకుండా బయటపడ్డారు. ఝాన్సీ రెడ్డికి తీవ్ర గాయం కావడంతో ఆమెను హుటా హుటిన హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.

# పోలీసులు వృత్తి నైపుణ్యం సాధించాలి

## సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసులు విధుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ తోపాటు ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను సీపీ గురువారం ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ నందు పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చారు. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫొటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన ఇద్దరిని ఈ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి ప్రథమ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలకు ఎంపిక చేయబడుతుందన్నారు.. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ రవితో పాటు, జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది



పాల్గొన్నారు.

### పాత విడి భాగాల వేలం..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వాహనముల పాత విడి భాగాలు, టైర్లు, బ్యాటరీలను ఈ నెల 5న వేలం వేసేందుకు కమిషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ నిర్ణయించింది. వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు శనివారం ఉదయం 10 గంటలకు సిటీ మోటార్ ట్రన్స్ పోర్ట్ ఆఫీస్ హనుమకొండ, పోలీస్ హెడ్ క్వార్టర్స్ కి రావాలని సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com